**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.18-12-2017.**

## కాలవగట్టున మృతిచెందిన వ్యక్తి కేసులోముగ్గురు నిందితుల అరెస్ట్

ది.18.12.17న అజిత్‌సింగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుడమేరు వంతెన, రాఘవేంద్ర థిమేటర్ రోడ్డు, ఏలూరు కాలువ రోడ్డు మార్గంలో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను, **విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై ది.18.12.17న అజిత్‌సింగ్ పోలీసులు పైపులరోడ్డు వైవిరావు ఎస్టేట్ పరిసర ప్రాంతాలలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.**

విజయవాడ, బుడమేరు మధ్యకట్టకు చెందిన షేక్ బాజీ, కన్నా శెసికుమార్ మరియు ఒక జువనైల్ వీరు ముగ్గురు స్నేహితులు త్రాగిన మత్తులో ఒకవ్యక్తితో గొడవపడి హత్యకు పాల్పడ్డారు.

పై ముగ్గురు నిందితులు కలసి ది.17.12.2017వ తేది రాత్రి 09.00 గంటల సమయంలో బుడమేరు వంతెన, రాఘవేంద్ర థిమేటర్ రోడ్డు, ఏలూరు కాలువ రోడ్డు మార్గంలో ఒక వ్యక్తి భహిర్ భూమికి కాలవగట్టుకు వెళ్ళగా పై ముగ్గురు మద్యం మత్తులో అతనితో గొడవపడి అతనిని హత్యచేసినారు. హత్యచేసి వెళ్ళుతుండగా అటుగా వస్తున్న మరో వ్యక్తి చూసి అడిగినందుకు అతనినికూడా కొట్టి అక్కడ నుండి పారిపోయినారు.

ఈ కేసులో జరిగిన సంఘటనపై భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్ పోలీస్‌వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి అనుమానితులు, పాతనేరస్తుల కదలికలపై గట్టినిగా ఏర్పాటు చేసినారు. ఈ క్రమంలో అజిత్‌సింగ్ పోలీసు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు ది.18.12.2017వ తేది పైపులరోడ్డు వైవిరావు ఎస్టేట్ పరిసర ప్రాంతాలలో అనుమానంగా తిరుగుతున్న పై ముగ్గురిని అదుపులోకి తీసుకిని విచారించగా పై హత్య చేసినట్లు వెల్లడి కావడంతో ముగ్గురిని అరెస్టుచేయడం జరిగింది.

**ఈ నేరం జరిగిన వెంటనే ఏ.సి.పి నార్త్ శ్రీమతి శ్రావణి గారు, ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యన్నారాయణ, ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సహేరా, సి.సి.ఎస్ సిబ్బంది, క్లూస్‌టీమ్, డాగ్ స్క్వాడ్, ఐ.టి. టీమ్‌వారు మరియు నైట్‌రౌండ్స్‌లో ఉన్న ఆఫీసర్స్, సిబ్బంది రంగంలోకిదిగి కొన్ని గంటల వ్యవదిలోనే చాకచక్యంగా వ్యవహరించి నిందితుల కదలికలను సి.సి ఫుటేజ్ ద్వారా గుర్తించి పట్టుకున్నారు. ఈ కేసును చేదించిన ఆఫీసర్స్ మరియు సిబ్బందిని నగర పోలీస్‌కమీషనర్ గారు అభినందించారు.**

నగరంలో చిన్న నేరగాళ్ళ నుండి పెద్ద నేరస్థుల వరకు అందరి చరిత్రను పోలీస్ శాఖ గుప్పెట్లో ఉండటమే కాకుండా వారిపై నిరంతర నిఘాను పెట్టి నేరాలను అదుపు చేయడంతోపాటు వారి కదలికలను నిరంతరం గమనించడం జరుగుతుంది.

-- xx --